ఒకదానికొకటి సంబంధంలేని ప్రశ్నలన్నీ కలిసి ఒక చిక్కుముడి తయారయింది.

"నేను ఉద్రేకాలు లేని మనిషిని కాదు. కాని ఏవేవో ఇన్హిబిషన్స్. ఈ సమాజం ఆడదానికి పెట్టిన అనేకమైన ఆంక్షలు. వ్యక్తిగా నాకున్న నమ్మకాలు నా ఉద్రేకాల్ని చంపేశాయి. కేవలం ఈ దేశంలో ఆడపిల్లగా, అదీ మధ్యతరగతి ఆడపిల్లగా పుట్టి పెరగడంవల్లే నేనిలావుండగలిగాను. మగవాడిగా పుడితే అతనిలానే ప్రవర్తించడానికే ఎక్కువ అవకాశముందనిపిస్తుంది నాకు. అంటే- తప్పేదైనావుంటే అది అన్ని అవకాశాలూ, అధికారాలూ మగవాడి కట్టబెట్టిన సంప్రదాయానిదికాని. వ్యక్తిగా నా భర్త తప్పేంలేదనే నిర్ణయానికొచ్చాను." ఏమాత్రం ఆవేశం లేకుండా చెప్పసాగింది అమర. ఆమె సిద్ధాంతాలు పూర్తిగా మింగుడుపడడం లేదు శ్రుతికి.

"ఐతే యిదంతా మీకు సహజంగా కనిపిస్తోందా?" ఆమెతో చర్చ ఆసక్తికరంగా వుంది శ్రుతికి. తరువాత చూడాల్సిన పేషెంట్స్ ఎవరూ లేకపోవడంవల్ల తీరిగ్గాకూడా వుంది.

"నా కెలా కనిపిస్తోందన్నదికాదు సమస్య. యిప్పుడున్న పరిస్థితి యిది. యీ పరిస్థితిలో ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా బ్రతుకులోని తీపిని ఎంత ఎక్కువగా అనుభవించగలం అని ఆలోచిస్తున్నాను.... జీవితం చాలా చిన్నది. అందులో దాదాపు సగభాగం గడిచిపోయింది. గడిచిపోయినవాటి గురించి, ఎంత ప్రయత్నించీ తిరిగి సరిచేయలేనివాటి గురించి తల బద్దలు కొట్టుకుంటూ తన జీవితంతోపాటు ఎదుటివాడి జీవితాన్ని కూడా నరకం చెయ్యడం మంచిది కాదనిపించింది....దంపతులకు కావలసిందివేర్వేరుగా గడిచిపోయిన గతంకాదు, ఒకటిగా నడుస్తున్న వర్తమానం, ఒకటిగా నడవవలసిన భవిష్యత్తు.. గతంతో రాజీపడకపోవడం తెలివితక్కువ, వర్తమానంతో రాజీపడిపోయి బ్రతకడం అసమర్థత." శ్రుతి మనసులోని చిక్కుముడి మరింత జటిలం కాసాగింది. అమరమాటల్తో, విలువలు, తప్పొప్పుల ప్రమాణాలు మారిపోతున్నాయి. అవి కొద్దో, గొప్పో ఆడ, మగ యిద్దరికీ వర్తిస్తున్నాయి. ఈ పరిస్థితిలో కొంత రాజీ, కొంత తిరుగుబాటు, కొంత కన్‌ఫ్యూషన్ తప్పవేమో!- అమర వంక చూస్తున్న శ్రుతిలో ఆలోచనల వలయాలు లేస్తున్నాయి.

# ఇంక్రిమెంట్



జోరా శర్మ

"రండి రండి! మేష్టారు! ఈ మధ్య బొత్తిగా నల్లపూసయ్యారు. అసలు దర్శనాలే లేవు" అంటూ మా ఇంటాయన (అంటే, మా హౌసోనరు) ఆప్యాయంగా పిలుస్తుంటే ఆ ప్రసన్న వదనాన్ని తిలకించి పులకించి "సర్వవిఘ్నోపశాంతయే" అనుకొంటూ ఇంటాయన ఇంట్లోకి అడుగుపెట్టాను. పిల్లనిచ్చిన మామగార్లా ఎన్నెన్ని కుశల ప్రశ్నలు! పడుచు పెళ్ళాం ఓరచూపులా ఎంత చక్కిలిగింత! ఒక్కసారి మా పెద్దాఫీసరు నాకొక్కడికే శాలువా గప్పి సన్మానం జేసినంత ఆనందం! నామీద నాకే హాశ్చర్యం! ఇవ్వాళ లేస్తూనే నా మొహం నేనే జూసుకొన్నా. ఏమిటీ శుభ శకునాలనుకొంటూండగా, ఇంటాయన శచీదేవిలా డైరెక్టుగా అమృతభాండం అందిస్తున్నట్లు కాఫీ కప్పందించాడు. తరువాత పేపర్లోకి దింపాడు. రాజకీయాల్లో ఓలలాడించాడు. ఆ తరువాత ఊళ్ళోకి లాక్కొచ్చాడు.

"మొత్తంమీద మనూరికి ప్రమోషనిప్పించారు మేష్టారు" అన్నాడు.

"ఎప్పుడో యివ్వాలి సార్! ఐదున్నర లక్షల జనాభా వున్న ఊరిని ఇప్పుడా కార్పొరేషన్ చేసేది? ఎప్పుడో చెయ్యాలి" అంటూ నాన్‌స్టాప్‌గా చెప్పి కొరబోతున్న కంఠాన్ని సవరించుకున్నాను.

"ప్రమోషనొచ్చినందుకు మీకు యాభై రూపాయలు ఇంక్రిమెంటివ్వాలి మేష్టారూ" అని నవ్వుల పువ్వులొలికించి గిల్లి మరీ చెప్పాడు.

అబ్బ! అబ్బ!! అనుకొంటూ ఇంటాయన పరసానికి లెక్కలేనన్ని ఆనందబాష్పాలు రాల్చి పారేసి, పట్టలేని ఆనందంతో పరవశించిపోయాను.

రెండ్రోజులయ్యాక ఇంటద్దె ఇవ్వడానికెళ్ళాను. అంతే!

ఆనందం [illegible]!

ఓరచూపు కోరచూపులా —

ఆఫీసరు యమధర్మరాజులా —

రాజకీయం ముళ్ళకంచెలా —

శచీదేవి శూర్పణఖలా —

అమృతం విషంలా —

ఊరికి ప్రమోషనొస్తే ఇంటద్దెకి ఇంక్రిమెంట్ పెరిగింది—

నీతి: ఉద్యోగస్తులకి ప్రమోషన్లురావు.

త్వరగా
మూలశంకకు
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

దహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కాతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ సిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు క్రమంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

3627 TG